

# అడల్ట్స్ ఓన్లీ కథ

**శివల పద్మ**

# తప్పటడుగు


''మనవాళ్ళ ఒక కొత్త ఆలోచనని గానీ, ప్రయోగాన్ని కానీ, ఒక కొత్త మార్పుని గానీ ఒప్పుకోరు. ఎంతసేపూ ఒకే ధోరణిలో వెళ్ళాలంటారు'' అన్నాడు వేణుగోపాల్.

కాఫీ కప్పు టీపాయ్ మీద పెట్టి ఏ విషయంలో అన్నట్టు చూసింది సత్యవతి.

''ఇదిగో..ఈ సినిమా గురించి సృష్టిస్తున్న సంచలనం చూడు. ఓ పద్దెనిమిదేళ్ళ అమ్మాయి అరవై ఏళ్ళ వారిని ప్రేమిస్తే అదేదో ప్రపంచంలో ప్రళయం వస్తున్నట్లు గగ్గోలు పెడుతున్నారు''

''సమాజానికి హితం కానిది అంగీకరించాల్సిన అవసరం లేదు'' క్లుప్తంగా అంది.

''ప్రతీది సమాజం దేశం అంటూ కూర్చుంటే ఎలా? మనిషికి కొన్ని ఎమోషన్స్ ఉంటాయి. అంతవరకూ సజావుగా సాగుతున్న లైఫ్ అయినా ఒక అల్లరి ఆడపిల్ల జీవితంలోకి వచ్చి చైతన్యాన్ని నింపుతే అది ఆ మగవాడికి ఒక కొత్త శక్తిని ఉత్సాహాన్ని, బ్రతుకు పట్ల ప్రేరణనని కలిగిస్తుంది. జీవితం అర్థమే మారిపోతుంది. నరనరానా చురుకుదనం వెల్లివిరుస్తుంది. అదలా ఉంచితే ఏ మనిషి భావాలు ఎప్పుడు ఏ రూపం తీసుకుంటాయో ఎవరూ ఊహించలేరు. ఆ భావ ప్రవాహానికి ఆనకట్ట వేయాలనుకోవడం మూర్ఖత్వం''



''ఎంతమాత్రం కాదు. ఒక అసహజమైన బంధం జీవితంలో ఎప్పుడూ ఆనందాన్నివ్వదు. అలా ఇస్తుందనుకోవడం ఒక ఇన్‌ఫాచ్యుయేషన్ మాత్రమే. మార్పు పేరుతో ప్రయోగం పేరుతో మనస్సులని కలుషితం చేసి పెడత్రోవ పట్టించే పోకడలు ఎప్పుడూ హర్షణీయం కాదు. ఆ ప్రయత్నాలు ఆదిలోనే త్రుంచాల్సిన అవసరం ఉంది''

''నీదంతా ఎప్పుడూ ఒకటే ధోరణి. ఎప్పుడూ వ్యక్తిగా ఆలోచించవు. మాటకి ముందు సమాజం అంటావు. వ్యక్తి ముందు-తర్వాతే సమాజం''

''కానీ సమాజం లేనిదే వ్యక్తి లేడు. వ్యక్తి సమాజంలో బ్రతుకుతున్నంత కాలం తనను సమాజంతో కలుపుకుని ఆలోచించాల్సిన అవసరం ఉంది''

''అది థియరీ..ఎమోషనల్ ప్రోబ్లెమ్స్ అనేవి మనిషికి సహజం. ఎవరి వరకో ఎందుకు? రేపు అనుకోకుండా ఓ ఇరవై ఏళ్ళ అమ్మాయి నా జీవితంలోనికి వచ్చి నా సాహచర్యాన్ని కోరుకుంటే నేనైనా కాదనలేనేమో''

''కచ్చితంగా కాదనలేరు. నేనొప్పుకుంటాను. మీరు కేవలం మీరు పొందబోయే థ్రిల్ గురించే ఆలోచిస్తున్నారు తప్ప అన్నెంపున్నెం ఎరుగని ఆ అమ్మాయి గురించి ఎక్కడ

ఆలోచిస్తున్నారు? ఎటాచ్‌మెంట్ అనేది ఎమోషనలా ఫిజికలా అనేవి పక్కన పెడితే ఆ తర్వాత ఆ అమ్మాయి బ్రతుకేమవుతుంది? ఆ అమ్మాయితో మీరెంత కాలం ఉంటారు? మీరు ఎంత జీవితాన్ని ఆ అమ్మాయికి ఇవ్వగలరు?''

''ఎందుకు? తర్వాత ఆ అమ్మాయి పెళ్ళి చేసుకుంటుంది?''

''భావోద్వేగాలు, ప్రేమ, తన్మయత, మోహం అన్నీ మీతో పంచుకున్నాక ఆ అమ్మాయి దగ్గర ఏం మిగిలాయని ఇంకొకడిని పెళ్ళి చేసుకొంటుంది? చేసుకున్న వాడికి ఏమిస్తుంది?''

''ఏమిటోలెద్దూ నీదంతా వితండవాదన'' అంటూ స్నానానికి లేచాడు వేణుగోపాల్.

సత్యవతి తనలో తాను నవ్వుకుంది. ఎప్పుడు వాదనలో ఓడిపోయినా ఈ మాటే అంటాడతను.

సత్యవతి తన రొటీన్‌లో పడిపోయింది.

వేణుగోపాల్‌కి మాత్రం ఎందుకో ఆ సినిమా మరీ మరీ వెంటాడుతోంది. ముఖ్యంగా ఆలయంలో కొన్ని దృశ్యాలు, గుండెల్లోకి చొచ్చుకుపోయి భావోద్వేగాలను కుదిపేలా ఉన్నాయి.

అవి గుర్తొస్తున్న కొలదీ అటువంటి అనుభవం తనకీ కావాలనే తపన అధికమౌతోంది.

మనస్సంతా ఎందుకనో అశాంతిగా తయారైంది.

ఇది వరకు లేనంత నిస్తబ్దత శూన్యం జీవితంలో ఆవరించుకున్న ఫీలింగ్ కలుగుతోంది.

సడన్‌గా ఎందుకనో జీవితం ఒక ఎడారిలా నిస్సారంగా కన్పించడం ప్రారంభించింది.

రోజూ అదే ఇల్లు- అదే వాతావరణం- అవే పనులు- అదే భార్య...ప్చ్... జనాలు మరీ రొటీన్‌కి అలవాటుపడిపోయి యాంత్రికంగా బ్రతికేస్తున్నారు. అందుకే ఎవ్వరిలోనూ ఎలాంటి ఉత్సాహమూ కన్పించదు. ఏదో బ్రతకాలి కదా అన్నట్టు బ్రతుకుతున్నారు. ఇంత యాంత్రికంగా, భారంగా ఎలాంటి ఉత్తేజమూ లేని జీవితం కూడా ఓ జీవితమేనా?

ఈ రకమైన ఆలోచనలు అతడిని చుట్టుముడుతుంటే మరింత అశాంతిగా అన్పించసాగింది. దాంతోపాటు అంతర్లీనంగా ఒక కొత్త తోడు కావాలన్న భావన కూడా చిగురులు వేస్తోంది.

అసలు ఆ భావనే గుండెల్లో కొండంత ఉత్తేజాన్ని నింపుతోంది. ఒక ఇరవై ఏళ్ళ అమ్మాయి పరిచయమైతే- అల్లరల్లరిగా తన మీద అధికారం చలాయిస్తూ తన వెంట తిరుగుతూ ఉంటే- చిలిపిగా అల్లరి చేస్తూనే అంతలోనే బేలగా ''నువ్వు లేనిదే నేను లేను. నేను నీ దాన్ని. నన్ను విడిచిపెట్టకు సుమా!'' అని గుండెల్లో ఒదిగిపోతుంటే-

మెడ చుట్టూ చేతులేసి ఉయ్యాలలూగుతూ చెవుల్లో గుసగుసలు చెపుతుంటే-

ఐస్‌క్రీమ్ కావాలని చిన్నపిల్లలా మారాం చేస్తూంటే-

''ఈ డ్రెస్ మీకేం బాగా లేదు. ఈసారి నేను సెలక్ట్ చేస్తాను'' అని చనువుగా షోరూమ్‌కి లాక్కెడుతుంటే-

అసలు ఆ మధురిమను వదులుకోలేక దైవాన్ని ఇంకాస్త జీవితం ఇమ్మని అడగాలని అనిపించదూ!

అంతవరకూ జీవితంలో ఉన్న స్తబ్దత అంతా పోయి సప్తవర్ణాల హరివిల్లుగా మారి భాసిల్లదూ?

వసంతమాసం వాకిటనే స్థిరపడిపోయినట్లుండదూ?

అర్ధరాత్రి మెలకువ వచ్చేసిన వేణుగోపాల్ పక్కకి చూసేసరికి ప్రశాంతంగా నిద్రపోతోంది సత్యవతి.

హు...ఎలాగోలా బ్రతికేయడం అలవాటైపోతే ఎంత ప్రశాంతంగానైనా ఉండవచ్చు. సణుక్కుంటూ లేచి బాల్కనీలో తలుపులు తీసి బయట నించున్నాడు.

పున్నమి రేయిలా ఉంది. వెన్నెల పాలధారలా మెరుస్తోంది.

పరిసరాలన్నీ ఆ నిశ్శబ్దంలో ఆ వెన్నెలలో తన్మయం చెందుతున్నట్లు మనోహరంగా ఉంది వాతావరణం!

ఈ వెన్నెల్లో ఒక అందమైన కన్నెపిల్లతో కబుర్లాడుకుంటూ గడిపితే ఎంత అద్భుతంగా ఉంటుంది!


అసలు అదే జరిగితే...ఈ వెన్నెల్లో- ఈ నిశ్శబ్దంలో మాధుర్యాన్ని మనసారా జుర్రుకుంటూ మౌనంగా ఒకరినొకరు చూసుకుంటూ గడిపినా చాలు..యుగాలు గడిచిపోతాయి.

చాలాసేపు అలాగే కూర్చుని ఏ తెల్లారుఝామునో బెడ్‌రూమ్‌లోకి వెళ్ళాడు వేణుగోపాల్.

''ఎక్స్‌క్యూజ్‌మి అంకుల్!''

## ఆనందమానందమాయె!

**అందాల తార శ్రియ 'శివాజీ'లో నటించడం కోసం ఎన్నో సినిమా చాన్సులని వదులుకోవాల్సి వచ్చింది. ఆ సినిమా పూర్తయేవరకూ మరే సినిమాలోనూ ఆమె నటించకూడదనే షరతుతో ఆ సినిమాని ఒప్పుకున్న శ్రియతో మరి మీరు ఎంతో నష్టపోయారు కదా అంటే- 'అలాని నేనేం అనుకోవడం లేదు. రజనీకాంత్ గారితో నటించాలని ఎంతకాలంగానో అనుకుంటున్నాను. అంత మంచి అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఆ ఒప్పుకున్నాను. ఆ సినిమా పూర్తయింది. అతి త్వరలోనే రిలీజ్ కూడా అవుతోంది. ఇక నా కొత్త సినిమాలు ఎలాగూ వస్తాయి. రజనీగారితో నటించాలనే నా కోరిక తీరినందుకు ఆనందంగా వుంది' అంటోంది శ్రియ.**



తీయని స్వరానికి వెనుతిరిగాడు వేణుగో పాల్. పోస్ట్ ఆఫీస్‌లో ఏదో ఫామ్ ఫిలప్ చేస్తున్నాడు అతడు.

ఎదుటి ఫ్లాట్‌లో ఉండే హాసిత. జీన్స్ ప్యాంట్ టీ షర్టులో ముద్దుస్తూ ఉంది.

''హాయ్ హాసితా! ఏమిటి ఇలా వచ్చావు?''

''ఎఫ్‌డీలు రెండు మెచ్యూర్ అయ్యా యంకుల్! వాటి ఎమౌంట్ తీసుకోవా లని.. మీ పని అయిపోతే నాకు లిఫ్ట్ ఇస్తా రేమో అని నా ఆశ!'' నవ్వుతూ అంది.

''ఓ ష్యూర్.. ఒక్క అయిదు నిము షాలు..''

బైక్ మీద వెనక అమ్మాయిని కూర్చోబెట్టు కుని నడపడం అనేది గతంలో కూడా జరిగినా ఇప్పుడు అదో వింత అనుభూతి కలిగిస్తోంది! శరీరం విచిత్రమైన పులకరింతలకు లోనవు తోంది.

''సాధారణంగా ఈ ఏజ్‌లో ఎవరూ బైక్ నడ పరు గాన మీకు మాత్రం ఇది బాగా సూట య్యింది అంకుల్! మీ డ్రైవింగ్ కూడా చాలా బాగుంది'' దిగిన తర్వాత ఒక తీయని కాంప్లి మెంట్ ఇచ్చింది హాసిత. లోలోన మురిసిపోతూ పైకి చిన్న మందహాసం చేసాడు వేణుగోపాల్.

బైక్ మీకు సూటయ్యింది అంటే అర్థం తను యంగ్‌గా కనిపిస్తున్నాననేగా? అయినా యంగే మిటి- నేటి ఆడపిల్లలు వయస్సు పైబడిన వారి వెంబడే పడుతున్నారు.

ఆ రాత్రి నిద్ర రాక దొర్లుతున్న భర్తని ఓర కంట చూసి ''ఏమిటో సంగతి? నిద్రరావడం లేదా?'' అనడిగింది సత్యవతి.

''ఆ.. కొద్దిగా డిస్టర్బ్‌డ్‌గా ఉన్నట్లుంది''

''ఏమిటో మిమ్మల్ని అంతగా డిస్టర్బ్ చేసి నది?'' ఆవలింతలు ముంచుకొస్తుంటే అడి గింది.


''అదే.. ఎమోషన్స్... రిలేషన్స్. .మనిషి.. మనస్సు..''

''చూడగా చూడగా ఆ సినిమా ప్రభావం మీ మీద బాగానే ఉన్నట్లుందే..''

గతుక్కుమన్నాడు వేణుగోపాల్.

''అదేం కాదు... జనరల్‌గా ఆలోచిస్తు న్నాను..'' మనిషికి తనను ప్రేమించే వాళ్ళు ఎప్పుడూ నచ్చుతారు కదూ!

''ప్రేమించే వాళ్ళనే కాదు- ఒక్కోసారి కొంద రికి కొందరు నచ్చుతారు. కొందరికి చూడగానే మంచి అభిప్రాయం కలుగుతుంది. ఇష్టం లాంటి భావం కూడా కలగవచ్చు. ఒక్కోసారి.. ఆ ఫీలిం గ్ని మనం ఎంత అదుపులో ఉంచగలుగుతాం అనే దాని మీద ఆధారపడి ఉంటుంది భవిష్యత్ పరిణామం.




''మనస్సులో కలిగే ప్రతి భావానికీ రూపం ఇచ్చే ప్రయత్నం చేయడం మంచిది కాదు. కొన్ని మనస్సుకే పరిమితం చేసి వదిలేయాలి. లేకపోతే పర్యవసానాలు అన్ని వేళలా పోజిటివ్‌గా ఉండవు.''

''ఒక భార్యగా చెపుతున్నావా?''

''లేదు. వ్యక్తిగా చెపుతున్నాను. భార్య కొన్ని పరిమితులకి లోబడి మాట్లాడుతుందేమో కానీ అవి కూడా లేకుండా చెపుతున్నాను. ముఖ్యంగా ఈ సినిమాకి అంత వ్యతిరేకత రావడానికి కారణం ఉంది. సినిమా అనేది చాలా పవర్‌ఫుల్ మీడియా. అది సామాన్య జనం మీద ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంగా యూత్ మీద. అది వారి జీవితానికి గానీ భవిష్యత్తుకి గానీ మంచిది కాదు...''

''కానీ బాధ్యతలతో విసిగి వేసారిన జీవితం లోకి ఒక కొత్త వ్యక్తి రాక మలయమారుతంలా అన్పించదా? అదే నీ విషయంలో అయితే? ఒక్కసారి ఆలోచించు..''

ఆవలించి దుప్పటి పైకి లాక్కుంది సత్యవతి.

''భగవంతుడి దయవలన నాకు పనికివచ్చిన పనులు కొన్ని ఉన్నాయి. ఇలాంటి విషయాలు ఆలోచించడానికి నా దగ్గర సమయం లేదు.. గుడ్ నైట్''

''డెహ్రాడూన్ నుంచి ఫోన్ వచ్చిందా? మీరైనా ఒకసారి చేసి ఉండాల్సింది?'' భర్తకు బ్రేక్‌ఫాస్ట్ ఇస్తూ అడిగింది సత్యవతి.

''వాడి దగ్గర ఆ ఫార్మాలిటీస్ అక్కర్లేదు. ఈ నెల ఆఖర్లో కొడుకుని తీసుకొని అమ్మాయిని చూడ్డానికి వస్తారు. నిన్నా ఇవాళా చూస్తున్నామా వాడిని? మనం అనుకున్న సంబంధమేగా?''

ఆ మధ్యాహ్నం కూతురికి ఫోన్ చేసాడు.

''ఏరా నాన్నా! మంత్ ఎండ్‌లో వస్తున్నావా? సుధీర్ అంకుల్ వాళ్ళు వస్తున్నారు..''

''కన్‌ఫర్మ్ చేస్తా డాడ్! ఆ తర్వాతే వాళ్ళని రమ్మనండి. బెటర్ ఒక త్రీమంత్స్ ఆగండి. ఈలోగా నా ఎగ్జామ్స్ అయిపోతాయి''

''ఒ.కె. యాజ్ యువర్ విష్.. బాగా చదువు కుంటున్నావా? డబ్బులు ఉన్నాయా? పంపమంటావా?''

''ఉన్నాయి.. మేము ఈ మధ్యలో ఏదైనా ట్రిప్‌కి వెళ్ళాలనుకుంటున్నాం. నేను ఫోన్ చేస్తాను''

''ఒ.కె. దెన్.. బై..''

హాసిత బర్త్‌డే షాపింగ్‌కి బయల్దేరు తోంది. వేణుగోపాల్ ఎదురయ్యాడు.

''హాయ్ అంకుల్! అమ్మకి ఎవరో గెస్ట్స్ వస్తున్నారట. షాపింగ్ పోస్ట్ పోన్ చేస్తా నంటే కాదు పొమ్మన్నాను. ప్లీజ్.. మీరు నాతో రాగలరా? నాకు నా డ్రెస్‌లు సెలెక్ట్ చేసుకోవడం రాదు. మీ సెలక్షన్ చాలా బాగుం టుంది'' అప్పుడే బయటికి వచ్చిన సత్యవతిని చూసి కేకేసింది. ''హాయ్ ఆంటీ! నేను అంకు ల్ని నాతో షాపింగ్‌కి తీసుకుపోతున్నాను''

''విత్ ప్లెజర్'' నవ్వుతూ చెప్పింది సత్యవతి.

హాసిత ఆత్మీయత, చనువు చూస్తుంటే అత డికి మనస్సు పరి పరి విధాల పోతోంది. అకార ణంగా ఈ అమ్మాయి ఎందుకింత క్లోజ్‌గా ఉంటోంది? తనునుంచి ఆమె ఏం కోరుకుం టోంది? అన్యాపదేశంగా తనకేమైనా చెప్పాలను కుంటోందా? తనే ఆమెను సరిగ్గా అర్థం చేసుకో వటం లేదా? ప్రతిచోటా తన కంపెనీ ఎందుకు కోరుకుంటోంది? ఆ రాత్రి కూడా నిద్రకి దూరమయ్యాడు వేణుగోపాల్. కొరియర్ బాయ్ అందించిన కవరు మీద కూతురి దస్తూరి చూసి కొద్దిగా ఆశ్చర్యపోతూ ఓపెన్ చేసాడు.

''మమ్మీ, డాడీ

ఫోన్‌లో చెప్పలేక లెటర్ రూపంలో చెప్పాలని ప్రయత్నిస్తున్నాను. మా ప్రొఫెసర్ నితీష్ అగర్ వాల్‌గారితో నా పరిచయం ఐదేళ్ళది. మొద ట్నుంచి నేనంటే ఆయనకు అభిమానం ఎక్కువ. నాకు కూడా ఆయనంటే ఒక స్పెషల్ ఇంటరెస్ట్ ఉంది. ఎందుకో తెలియదు. ఈమ ధ్యనే తెలిసింది నేనాయన్ని లవ్ చేస్తున్నానని. ఆయన వయస్సు అరవై రెండు. కానీ మా అను బంధంలో నాకు ఆ విషయం ఎప్పుడూ గుర్తుకి రాదు. మేమిద్దరం ఒకరి కంపెనీ ఒకరు బాగా ఎంజాయ్ చేస్తాం. నా ఏ నిర్ణయాన్ని కాదనని మీరు ఇక్కడ కూడా నా మనస్సు అర్థం చేసు కొని సపోర్ట్ ఇస్తారని ఆశిస్తున్నాను. ఎల్లుండి ఫ్లైట్‌లో ఆయనను తీసుకుని హైదరాబాద్ వస్తు న్నాను.

విత్ లవ్ - మీ రేణు''

కూలబడి పోయిన వేణుగోపాల్‌కి తన చేతి నుంచి లెటర్ జారిపోయినది కూడా తెలియ లేదు.

☆